777) శంకరాభరణం

ప|| ఈతడువో రాముడు ఏకాంగవీరుడు । ఏతలజూచినా తానె ఇరవుకొన్నవాడు ॥

చ|| చిరుత ప్రాయమునాడు శివునివిల్లువిరచి । మెరసి సీతను పెండ్లాడి మించినవాడు ।
తరి పదునాలుగు వేల దానవుల నిమిషాన । జరసి తానొక్కడే చదిపిన వాడు ॥

చ|| ఓడకవిల్లెక్కుపెట్టి ఊరకే ఒక్కమ్మున । ఏడు తాళ్ళు ధరను కూలవేసినవాడు ।
జాడాగా కొండలచేత జలనిధి గట్టించి । వేడుకతో లంకమీద విడిసిన వాడు ॥

చ|| రావణ కుంభకర్ణాది రాకాసుల పరిమార్చి । ఈవల అయోధ్యాపట్నమేలిన వాడు ।
శ్రీవేంకటాద్రిమీద జేరి మాల్యవంతమున । వేవేలు చందములను వెలసినవాడు ॥